తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
27 జనవరి 2025
పేజీలు : 08
Follow :

# నిరుపేదల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- చిట్టచివరి అర్హుని వరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తాం
- చంద్ర వంచలో నాలుగు కొత్త పథకాలను లాంచనంగా ప్రారంభించిన సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి








8లో..



# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి

- పారదర్శకమైన పాలనను అందించడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

8లో..

## మిర్జాపూర్ (బి) తపాలాధికారుల తీరుపై అసహనం



**న్యాల్‌కల్, జనవరి 26, (జనంసాక్షి):** మండలంలోని మిర్జాపూర్ (బి) తపాలా కేంద్రం (పోస్ట్ ఆఫీస్) అధికారుల తీరుపై పలువురు స్థానిక యువకులు అసహనం వ్యక్తం చేశారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకావిష్కరణను ప్రధాన అధికారి కాకుండా క్రింది స్థాయి అధికారులు అంజయ్య, ఫరీదులు జెండాను ఆవిష్కరించడం సరికాదని అసహనం వ్యక్తం చేశారు. జెండా ఆవిష్కరణ వేళ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయలేకపోవడం సరైంది కాదని స్థానిక యువకులు నర్సింలు, ప్రసాద్, బాలరాజ్, తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై "జనం సాక్షి" జిల్లా తపాలాధికారి ఎల్‌వి మురళి కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా.. మిర్జాపూర్ (బి) తపాలా కేంద్రం ఎస్పీఎం శోభారాణి అనారోగ్య కారణం వల్ల ముందస్తుగా సెలవు తీసుకున్నారని వివరణ ఇచ్చారు.

# సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 26, (జనంసాక్షి):** జిల్లాలోని మెదక్ మండలం బాలనగర్ గ్రామంలో ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను లాంఛనంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు లబ్ధి పొందడానికి బాలనగర్ గ్రామ ఎంపిక కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు నిర్ణయం తీసుకున్నాడం జరిగింది అని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఆహర్నిశలు పనిచేస్తుందని నూతనంగా ప్రారంభించిన నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు నిరంతర ప్రక్రియ కొనసాగుతాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, హౌసింగ్ పీడీ మాణిక్యం, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన పార్టీ కాంగ్రెస్

- దోచుకొని దాచుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు
- కల్వకుర్తి మున్సిపాలిటీ పై మళ్లీ ఎగిరేది బిఆర్ఎస్ జెండానే
- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కల్వకుర్తి, జనవరి 26, (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు గాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో ఐదేళ్ల పదవీకాలం దిగ్విజయంగా ముగించిన కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ పదేళ్ల కాలంలో

8లో..

# ప్రజాస్వామ్యానికి స్ఫూర్తిగా రిపబ్లిక్ దినోత్సవం

◆ **బీఆర్ఎస్ నేతల కితాబు**

**వనపర్తి, జనవరి 26, (జనంసాక్షి):** మహనీయుల త్యాగాల ఫలితంగా సాధించిన రిపబ్లిక్ దినోత్సవం ప్రజాస్వామ్యానికి స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు బీఆర్ఎస్ నేతలు కితాబిచ్చారు. వనపర్తి మున్సిపల్ పరిధిలోని నాగవరం సమీపంలో గల జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వివిధ శ్రేణుల నాయకులు గట్టు యాదవ్, బొలమోని లక్ష్మయ్య, పలుస రమేశ్ గౌడ్, వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు అందరికి సమానంగా అందాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగకర్త బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, కంచే రవి, బండారు కృష్ణ, గులాం ఖాదర్,



మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్ తిరుమల్, బీఆర్ఎస్ నాయకులు జాత్రు నాయక్, పరం జ్యోతి, రహీం, ఆవుల రమేష్, నీలసామి, చిట్యాల రాము, జొహెబ్ హుసేన్, నరేష్, సూర్య వంశం గిరి, ఇమ్రాన్, హరిఫ్, సునీల్ వాల్మీకి, భాగ్య రాజు, గాలిగల్ల క్రాంతి, బంగాలి రఘు, అరుణ్ యాదవ్, సుగురు రామస్వామి, ముని, కవిత, సురేష్, సాయి బాబా, విజయ్, ఖాదర్, నాగరాజు, శ్రీనివాసులు లక్ష్మణ్ శివతో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాడి వేడిగా లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం

**ఝరాసంగం, జనవరి 26, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృశ్య మాలిక ద్వారా లబ్ధిదారులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం మండల పరిధిలోని బర్దీపూర్ రైతువేదికలో ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన కొంత మంది లబ్ధిదారుల పేర్లు లిస్ట్ లో లేకపోవడంతో కొద్ది సేపు వాగ్వాదం జరిగింది. అర్హులైన పేర్లు లిస్ట్‌లో రాకుండా అనర్హుల పేర్లు ఉండడం ఎంత వరకు సమంజసమన్నారు. అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ మనోజ్ లబ్ధిదారులకు అర్థమయ్యేలా సంక్షేమ పథకాల గురించి స్పష్టంగా వివరించడంతో లబ్ధిదారులు సద్దుమణిగారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికపై ఏలాంటి అపోహలు ఉండరాదని, ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు రావు పాటిల్, మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి, తహశీల్దార్ తిరుమల రావు, ఎంపిడిఓ సుధాకర్, మాజీ ఎంపిపి దేవిదాస్, నాయకులు వేణుగోపాల్, శంకర్ పటేల్, నరేష్, శేఖర్ పటేల్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులను సన్మానించిన కౌన్సిలర్ విశాలాక్షి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 26, (జనంసాక్షి):** నారాయణ పేట్ పట్టణంలో 14వార్డులో గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా వార్డు కౌన్సిలర్ సిద్ది విశాలాక్షి వెంకట్ రాములు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. అలాగే, ఆర్పిలు, అంగన్వాడీ టీచర్‌లని శాలువాతో సన్మానించారు. అంతకు ముందు వార్డులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 ఏళ్ల పాటు ప్రధానంగా పారిశుధ్య కార్మికులు చేసిన సేవలను అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు బూత్ అధ్యక్షులు బండి నాగరాజు, గౌరీ శంకర్. బూత్ ప్రధాన కార్యదర్శులు దామోదర్ గౌడ్, కేదార్ నాథ్, ఆంగన్ వాడి టీచర్లు, ఆర్పీలు, వార్డు ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు మిర్చి వెంకటయ్య, పాండు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణీ



**ఝరాసంగం, జనవరి 26, (జనంసాక్షి):** పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటు పది అనంతరం విద్యార్థులు ఉన్నత చదువుల కోసం వివిధ కోర్సులపై వివిఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ నాయుడు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని కుప్పానగర్ ఉన్నత పాఠశాల, మాచ్నూర్‌లోని కేంద్రీయ విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు హైదరాబాదులోని బాచుపల్లి వివిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల బృందం పరీక్ష సామాగ్రి (ప్యాడ్లు, పెన్నులు)లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ప్రొఫెసర్లు సందీప్ చైతన్య, హరిప్రియ, రమేష్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, వివిఎస్ఆర్ కళాశాల బృందం, పాఠశాల సిబ్బంది, నాయకులు రాజుస్వామి, రాజరత్నం, దేవిపుత్ర, తుల్జారాం, కార్తీక్, సంతోష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి

◆ **ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సదాశివపేట, జనవరి 26, (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించాలని, లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమిస్తామని అన్నారు. ఆదివారం సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన నాలుగు సంక్షేమ పథకాల పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా అధి



కారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, ఎకరంలోపు భూమి ఉన్న వారికి కూడా వ్యవసాయ కూలీలుగా గుర్తించి, వ్యవసాయ కూలీలకు ఇచ్చే 12 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో ల



క్ష్మి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు మండల ఏఈ కోటేశ్వరరావు, ఏవో రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిరు, మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెడ్‌పిఎస్ఎస్ పాఠశాలకు ఆర్థిక సహాయం



**కొమురవెల్లి, జనవరి 26, (జనంసాక్షి):** కొమురవెల్లి స్థానిక జెడ్‌పిఎస్ఎస్ పాఠశాల అభివృద్ధి మౌలిక అవసరాల దృష్ట్యా కొమురవెల్లి గ్రామ నివాసి స్వాములపల్లి కనకచారి తన వంతుగా 25000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కొమురవెల్లి మండల విద్యాధికారి (యాంఇవొ), స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌కు అందజేయడం జరిగింది. ఆర్థిక సహాయం అందించిన స్వాములపల్లి కనకచారికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల పక్షాన హృదయ పూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంజెఆర్



**ఉర్కొండ, జనవరి 26, (జనంసాక్షి):** మండలంలోని ఇప్పాపహాడ్ గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఇప్పపహడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులకు ఆర్థిక సహాయం ఇచ్చారు. బిజెపి సీనియర్ నాయకులు కానుగుల బుచ్చయ్య, దుబ్బ రాములు, నారన్ సుందర్ రెడ్డి, డి.రాములు మాదిగ, కోండ రమేష్, వంగూరి శ్రీ శైలం, చిన్న కృష్ణయ్య, శేశాంక్ రెడ్డి, ద్యారా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలలో పారిశుధ్య కార్మికులను సన్మానం



**గద్వాల్ రూరల్, జనవరి 26, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల పట్టణంలోని 2వ వార్డులో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ లక్ష్మీకాంతరెడ్డి లక్ష్మీనరసమ్మ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ నేటితో తమ ఐదు సంవత్సరాల పదవీకాలంలో ముగిసిపోతుంది. వార్డు అభివృద్ధికి నా వంతు శక్తి వంచన లేకుండా కృషి చేశాను అని తెలిపారు. కార్యక్రమంలో సాయి శ్యామ్ రెడ్డి, పాల్గొన్నారు.

# బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హుస్నాబాద్, జనవరి 26, (జనంసాక్షి):** భారత 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ జాతీయ పతాక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీమతి లక్కిరెడ్డి తిరుమల, ఓబిసి మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయికుంట చందు తగరం లక్ష్మణ్, ఉపాధ్యక్షులు భోగ మహేష్, సీనియర్ నాయకులు కొత్తపల్లి అశోక్,పూదరి శ్రీనివాస్, కాగిత మధుసూదన్ రెడ్డి కవ్వ రాంభూపాల్ రెడ్డి, భూశంకరాచారి పాల్గొన్నారు.

### గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని

## 76 మొక్కలు నాటిన విద్యార్థులు




**నంగునూర్, జనవరి 26, (జనంసాక్షి):** నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలోని 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశాంత్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం పాఠశాల ఆవరణల సమావేశంలో విద్యార్థులతో సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. అనంతరం విద్యార్థులతో పాఠశాలల ఆవరణలో 76 మొక్కలు నాటడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు సుశాంత్ కుమార్, ఉపాధ్యాయులు బొందయ్య, సులోచన, సంపత్, వెంకటేష్, కైలాసం, కీర్తన, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆలంపల్లిలో సంక్షేమ పథకాల అమలు



**కృష్ణ, జనవరి 26, (జనంసాక్షి):** కృష్ణ మండలం ఆలంపల్లి గ్రామంలో ప్రజాపాలన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకముల ప్రారంభోత్సవ సభ ఘనంగా నిర్వయించారు. ఈ కార్యక్రమంలో నాలుగు పథకాల లబ్దిదారులకు మంజూరు పత్రాలను మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జానయ్య, ఎంపివో విజయలక్ష్మి, మండల్ ఎవో సుదర్శన గౌడ్, ఆర్ఐ అమర్నాథ్, పంచాయితీ కార్యదర్శి భగత్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు రాజప్పగౌడ, కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు, పాల్గొన్నారు.

### గణతంత్ర దినోత్సవ సందర్భంగా

## అంబేద్కర్‌కు ఘన నివాళి



**హుస్నాబాద్, జనవరి 26, (జనంసాక్షి):** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేశ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి, ఎగ్గోజు సుదర్శన్ చారి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్‌కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ,సిపిఐ సినియర్ నాయకులు అయిలేని మల్లారెడ్డి, రైతు సంఘం మండల నాయకులు జంగ విజయ, సిపిఐ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## జ్ఞాన సంగమ పాఠశాలలో, ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**కృష్ణ, జనవరి 26, (జనంసాక్షి):** కృష్ణ మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గురుజాల శివరాజ్ పాటిల్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్య చట్టాలను పాటించాలని దేశాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అదినేత శివ రాజ్ పటేల్, కృష్ణ మాజీ సర్పంచ్ మహదేవ్, హిందూపూర్ నాగరాజ్ గౌడ, గీరిష్ తాతా, మల్లికార్జున్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనాబేగం, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఆఫీస్‌లో ఘనంగా గణంత్ర వేడుకలు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 26, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ బిజెపి కార్యాలయంలో ఆదివారం గణంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కే.రతంగ్ పాండు రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్‌కుమార్, మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎస్.రఘుపాల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కోహెడలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కోహెడ, జనవరి 26, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు భరతమాత, ఆర్మీ పోలీసు తదితర వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ కూడలిలో నృత్యాలు చేశారు. పాఠశాల ఆవరణలో దేశభక్తికి సంబంధించిన పాటలు, నృత్యాలు చేశారు. ఆటల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపల్ ఆశోద శైలజ, కరస్పాండెంట్ ఆశోద అంజయ్య బహు మతులు అందజేశారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్
- నిర్వాహకులు పి.వెంకటయ్య




**కల్వకుర్తి, జనవరి 26, (జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలోనీ పీబిఎస్, ప్రభుత్వ వృద్ధాశ్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్యతో కలిసి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆవిష్కరించారు. అంతకు ముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధులకు పండ్లు, బట్టలను నిర్వాహకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు జమ్ముల శ్రీకాంత్, ఆంజనేయులు, వృద్ధులు, హెూం –కో ఆర్డినేటర్ పద్మ, అసిస్టెంట్ హెూమ్ కోఆర్డినేటర్ పరమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన పంచాయతీ కార్యదర్శి రఘుస్వామి



**కృష్ణ, జనవరి 26, (జనంసాక్షి):** కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పంచాయతీ కార్యదర్శి రఘుస్వామి అద్వరంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను కార్యదర్శి రఘుస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రఘుస్వామి, మాజీ ఎంపిటిసి కోంకల్ వెంకటేష్, మాజీ వార్డ్ నెంబర్ హుస్సే నప్ప కోరుమని దేవు, ఈడికి భీమన్న, వాకిటి గోపాల్, అంగన్వాడి ఉపాధ్యాయులు కమలమ్మ, కాంగ్రెస్ యల్లప్ప, వెంకటేశ, ఆశా వర్కర్స్,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గణేశ, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ యువకులు, పాల్గొన్నారు.

## ఘణంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మహమ్మదాబాద్, జనవరి 26, (జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవ వేడుకలను మహమ్మదాబాద్ మండల కెంద్రంలో నిర్వహించారు. పట్టణంలోని పలు పాఠశాలలో 76వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. మండల తహశీల్దార్ కార్యలయం పై ఎంఆర్వో తిరుపతయ్య, పోలీస్ స్టేషన్‌పై ఎస్ఐ శేఖర్ రెడ్డి, రైతు వేదిక దగ్గర ఎఓ నరేందర్, ఏటిఆర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అంజిరెడ్డి, కరెస్పాండెంట్ హన్మంత్ రెడ్డి, ఆయా పాఠశాలలపై ప్రధానోపాధ్యాయులు మువ్వన్నెల జండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసి సమావేశంలో ఎంఈఓ రాజునాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**శివ్వంపేట, జనవరి 26, (జనంసాక్షి):** భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటుగా మండల కేంద్రం శివ్వంపేటలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా పలు గ్రామాలలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ షఫీ యొద్దీన్, ఆర్ఐ కిషన్, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఏపీవో అనీల్ కుమార్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, సీఈవో మధుయాదవ్‌లతో పాటుగా నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

- క్రీడా సామగ్రి అందజేసిన ద్యాపా నిఖిల్ రెడ్డి



**ఊర్కొండ, జనవరి 26, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మాధారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి జై భీమ్ యూత్ సభ్యులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జై భీం యూత్ అధ్యక్షుడు పోలె భాస్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ, సేవదళ్ మండల అధ్యక్షుడు పోలె ఉపాధ్యక్షుడు ఆకుల దయాకర్ గణేష్, మ్యాకల శివకుమార్, పంజుగుల్ల ప్రసాద్, పోలే కృష్ణయ్య హరికృష్ణ ఉన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**శ్రీరంగాపూర్, జనవరి 26, (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండలం కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మొదట పోలీస్ స్టేషన్లో జాతీయ పతాకావిష్కరణ ఎస్ఐ రామకృష్ణ ఎగురవేశాలు. తదనంతరం తాసిల్దార్ కార్యాలయంలో మురళి గౌడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, ఎంపీ డీవోరవి నారాయణ పిఎసిఎస్ కార్యాలయంలో, జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాము యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, శ్రీరంగాపూర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు. ఆర్ వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, శ్రీనివాసులు, డిప్యూటీ తాసిల్దార్ అనురాధ, ఆర్ఐ రాధాకృష్ణ, ఏఎస్ఐ శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి ఏల్ల స్వామి యాదవ్, ఎం వెంకటయ్య యాదవ్ సే

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- హాజరైన ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర
- ఆకట్టుకున్న ఇందిరమ్మ ఇళ్లు నమూనా శకటం
- అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు









**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 26, (జనంసాక్షి):** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి, అదనపు ఎస్పి సంజీవరావు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. పోలీస్ శాఖ,వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, డెయిరీ, పశువైద్య, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు.

**ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నె తెచ్చాయి. ప్రభుత్వ పాఠశాలల బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్‌తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

# విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడిన వారికి శాలువాతో సత్కారం

**చిలప్ చేడ్, జనవరి 26, (జనంసాక్షి):** మండలంలోని ఫైజాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గత ఐదు సంవత్సరాల నుండి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించగా విద్యార్థులకు బహుమతుల వితరణకు సంబంధించి పూర్తి ఖర్చు అంతి రెడ్డిగారి శ్రీకాంత్ రెడ్డి చెల్లిస్తున్నారని. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తారా సింగ్ తెలియజేశారు అలాగే పదవ తరగతి బోర్డు ఎగ్జామ్‌లో పాఠశాలలో ఫస్ట్ క్లాస్ మార్కులు అలాగే సెకండ్ క్లాస్ మార్కులు వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులకు అంతి రెడ్డిగారి నర్సింహారెడ్డి (జిఎన్ఆర్) గత రెండు సంవత్సరాల నుండి స్కూల్ ఫస్ట్ క్లాస్ మార్కులు వచ్చినటువంటి విద్యార్థికి 5000/రూపాయలు సెకండ్ మార్కులు వచ్చినటు వంటి విద్యార్థికి 2500 రూపాయలు. నరసింహారెడ్డి జీవిత కాలం ప్రోత్సాహం ఇస్తున్నట్టు. ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఇందులో భాగంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సహిస్తూ ఆటపాటల సౌకర్యం కొరకు జనవరి 26న డీజే సౌండ్ సౌకర్యార్థం అనిల్ అజ్జమార్రి గ్రామవాసులు ఇచ్చారని అన్నారు శ్రీకాంత్ రెడ్డి. నరసింహారెడ్డి. అనిల్. లని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఫైజాబాద్ గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఫైజాబాద్ గ్రామ పెద్దలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.







# కడవేర్గు విద్యార్థులకు టీ షర్ట్స్, బహుమతుల బహుకరణ



**చేర్యాల, జనవరి 26, (జనంసాక్షి):** మండలంలోని కడవేర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 130 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన జల్లి నాగయ్య జ్ఞాపకార్థం వారి భార్య కళవ్వ, కుమారుడు రమేశ్ కుమార్‌లు స్పోర్ట్స్ టీ షర్ట్స్ అందించడమే కాకుండా గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటలు సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను, పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. ఎన్.చంద్రశేఖర్ రావు, ఉపాధ్యాయులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించడం సంతోషమని, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జల్లి రమేశ్ కుమార్ మాట్లాడుతూ కన్న ఊరి పాఠశాలకు సేవచేసే అవకాశం కలిగినందుకు సంతోషిస్తున్నానని, గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన తాళ్లపల్లి నర్సయ్య, అనంతుల మల్లేశం, జల్లి రాజు, వినీత్ బాబుతో బాటు ఉపాధ్యాయులు రమేశ్, కృష్ణమూర్తి, రామకృష్ణ, లింగయ్య, కాంతికృష్ణ, మమత, అరుణ, సాజిదా, ప్రీతి, సిఆర్పి రవీందర్, దినేశ్, శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న పోలీస్ సిబ్బంది రాజు గౌడ్



**శివ్వంపేట, జనవరి 26, (జనంసాక్షి):** విధులపట్ల అంకిత భావంతో పనిచేస్తూ, స్పెషల్ బ్రాంచ్ వీంగ్‌లోనే శివ్వంపేట మండలం నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ప్రత్యేక పోలీసు సిబ్బందిగా గుర్తింపు పొందిన రాజుగౌడ్ సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం ఆయనను ఉత్తమ పోలీస్ సిబ్బందిగా గుర్తించి, 76 భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆదివారం కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్‌ల చేతుల మీదుగా పోలీస్ శాఖ నుంచి రాజుగౌడ్‌కు ఉత్తమ అవార్డు అందజేశారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**తూప్రాన్, జనవరి 26, (జనంసాక్షి):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సూపర్ మనోహరాబాద్ మండలాలలో ఘనంగా జరిగాయి. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డివో జయచంద్ర రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషాద్రి తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ విజయలక్ష్మి, తూప్రాయం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సమరం, నాయక్ యూఎస్ఎస్ కార్యాలయం వద్ద సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డిలు పతాకావిస్తున్న చేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కొండపాక, కుకునూరుపల్లి, జనవరి 26, (జనంసాక్షి):** కుకునూరుపల్లి మండలంలోని కోనాయిపల్లి గ్రామనికి చెందిన దున్నపోతుల కనక రాజు అదివారం మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ మిట్టపల్లి బుషి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలు నిమిత్తం రూ.9 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వెంట రాజు, పోచయ్య, మల్లయ్య, రవి, అయిలయ్య, కర్ణాకర్, ఉన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చేర్యాల, జనవరి 26, (జనంసాక్షి):** చేర్యాల మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎస్. నాగేందర్, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో మహబూబ్ అలీ, పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎల్.మార్కెట్ కార్యదర్శి గ్యాదరి పరమేశ్వర్, చేర్యాల రైతు వేదిక ముందు మండల వ్యవసాయ అధికారి పులి బోగేశ్వర్‌లు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపూరి రాజలింగం, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా-వెంకన్న, మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూప రాణి-శ్రీధర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, ప్రముఖ విద్యావేత్త చెల్లన్నగారి కృష్ణాజీ, తాజా మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, టీడీపీ రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ అధ్వర్యంలో విద్యార్థులకు బహుమతుల ప్రదానం





**కొండపాక, జనవరి 26, (జనంసాక్షి):** కోణం శిరీష శ్రీకాంత్ అధ్వర్యంలో స్థాపించిన లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ వారి ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 28వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి పోటీ పరీక్ష పాత్ ఫైండర్ ఫేస్ వన్‌లో ప్రథమ,ద్వితీయ స్థానాలలో నిలిచినటువంటి విద్యార్థులకు జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉషోదయ యూత్ అసోసియేషన్ దుద్దెడ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్నటువంటి అన్ని పాఠశాలలలో విద్యార్థులకు సర్టిఫికెట్ అదివారం అందజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచినటువంటి విద్యార్థులు ఫిబ్రవరి 10న జరిగే పెస్ 2 జిల్లా స్థాయి పోటీ పరీక్షలో పాల్గొనడానికి అర్హత సాధించారన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ హెడ్ రమేష్, కోఆర్డినేటర్ దేవేందర్, ఉషోదయ యువజన సంఘం సభ్యులు ఉన్నారు.



## అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ సంబరాలు

**శ్రీరంగాపూర్, జనవరి 26, (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. అనంతరం ప్రధానోపాధ్యాయులు టి.రవీందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు జి.మోహన్ రాజు, వసంతపురం రాజు కె. దామోదర్ బాబు,సమ్రీన్ బేగం, బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాసులు, ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్లీమ్ బేగం, ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి.చంద్ర శేఖర్, పాఠశాల పూర్వ విద్యార్థి అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిపిఆర్ఓ ఫోటోగ్రాఫర్‌కి ఉత్తమ అవార్డు

◆ గుంటి వినోద్ సాగర్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు



**వనపర్తి బ్యూరో, జనవరి 26, (జనంసాక్షి):** వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిపిఆర్ఓ ఆఫీసులో ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న గుంటి వినోద్‌సాగర్‌కు ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు రావడం జరిగింది. 26 జనవరి సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాలమైనదానాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ స్థానిక శాసనసభ్యులు మేఘా రెడ్డి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకోవడం జరిగింది. ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం పట్ల టీయూ డబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి జి. మధు గౌడ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి డి.మాధవరావు, స్టాఫ్ రిపోర్టర్లు, మల్యాల బాలస్వామి, శ్రీనివాసరావు, రాజు, లక్ష్మణ్, విజయ్, భాస్కర్, కమల్ వనపర్తి పట్టణ అధ్యక్షులు లట్టుపల్లి రవికాంత్, ఎలక్ట్రానిక్ మీడియా ఎన్ టీవీ అంజి,వాహిద్,అరుణ్,పలువురు ఉద్యోగులు, బంధుమిత్రులు గుంటి వినోద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మానవపాడు, జనవరి 26, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల పరిధిలోని కొర్విపాడు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేష్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మహేష్ మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. ఉపాధ్యాయులు మల్లన్న, నిస్సార్ అహ్మద్, పాల్గొన్నారు.

## సిఎం కప్ రాష్ట్రస్థాయి విజేతలకు ఘన సన్మానం



**కృష్ణ, జనవరి 26, (జనంసాక్షి):** సిఎం కప్ రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచిన కృష్ణ మండలం గుడెబల్లూర్ యువకులను ఆదివారం ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానం నిర్వహించారు. స్విమ్మింగ్‌లో వాకిటి అంజినేయులు, కబడ్డిలో బ్యారెట్ యల్లప్ప, జెర్కంట వేంకటేష్, కొంకల సాయి ప్రసాద్, గెలుపొందారు. ఆ యువకులకు రిపబ్లిక్ డే సందర్భంగా గుడెబల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ ఉపాధ్యాయులు, సన్మానించారు.

# మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం




**మక్తల్, జనవరి 26, (జనంసాక్షి):** నూతన జాతీయ మార్కెట్ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఏఐయుకేఎస్ టియుసిఐ, ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్‌లో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు అధ్యక్షత వహించగా ఏఐయుకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.సలీం, సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యస్ కిరణ్, టియుసిఐ ఉపాధ్యక్షులు భుట్టో, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.భాస్కర్‌లు మాట్లాడుతూ 2014-2018 రెండు విడతలుగా కేంద్రంలో అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి దేశ రతంగానే బలోపేతం చేయుటకై రైతులు వ్యవసాయ పంటల పెట్టిన పెట్టుబడిపై అదనంగా 50% కలిపి ధర నిర్ణయించి 2022 నాటికి దేశ రైతన్న అనాటి ఆదాయాన్ని రెండింతలు చేస్తామని ప్రకటించారు. కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అన్నారు. ఈ చట్టాల వల్ల కంపెనీ యజమానులకు భారతదేశ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చేటటువంటి స్థితి వస్తుందన్నారు. కార్మికులకు వేతన సంఘం సిఫార్సు చేసిన 26 వేల వేతనాన్ని అమలు చేయాలని అన్నారు. వ్యవసాయ కూలీలకు రోజుకు 600 రూపాయలు ఉపాధి కూలీ నిర్ణయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ వెంకటేష్ మల్లేష్ అజయ్, రాకేష్ గణేష్ నర్సమ్మ లొట్టి గోవిందు ఎల్లప్ప, కొల్లంపల్లి మల్లేష్ బాలకృష్ణ గౌడ్, బొచ్చు అంజప్ప, తిప్పయ్య, నాగేష్, చిన్న బాలు, బాబు సంజీవ తిమ్మప్ప నరసింహ పాల్గొన్నారు.

## తోటపల్లి, ఎల్లికట్టలో పర్యటించిన ఉప్పల



**కల్వకుర్తి, జనవరి 26, (జనంసాక్షి):** కల్వకుర్తి మండలంలోని తొటపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మూడు కుటుంబాలను ఉప్పల వెంకటేశ్ పరామర్శించారు. పరామర్శించి వారి పిల్లల చదువుకు పూర్తి బాధ్యతను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదివిస్తానని చెప్పడంతో పాటు మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా ఎల్లికట్ట గ్రామంలోని చెన్న కేశవ స్వామి దేవాలయానికి, హనుమాన్ దేవాలయానికి తన ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు మధు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు గణేష్ పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మానవపాడు, జనవరి 26, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలోని.. గణతంత్ర దినోత్సవ వేడుకను పురస్కరించుకొని స్థానిక పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించిన డిఈ రెడ్డప్ప. ఈ సందర్భంగా డిఈ రెడ్డప్ప మాట్లాడుతూ. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరాంకితమవుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈలు ప్రశాంత్, భరత్ రెడ్డి, జెటివో ఖలీల్, సిబ్బంది మల్లికార్జున్, శాఖా గ్రంధాలయం పార్ట్ టైం వర్కర్ జి.గోకరన్న, పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** నారాయణపేట లోకల్ డ్రైవర్ యూనియన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆర్టీవో మెగా గాంధీ హాజరై పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఆర్టీవో మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి రోడ్డు నియమాలను పాటించాలని సూచించడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లా ఆర్టిఏ నెంబర్ పోషల్ రాజేష్‌కు లోకల్ డ్రైవర్ యూనియన్ తరపున పులమల శాలువతో సత్కరించారు. నారాయణపేట లోకల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు ముస్తఫా, ఉపాధ్యక్షుడు చిరు, డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వార్డు అధికారులను ఘనంగా సన్మానించిన 9వ వార్డు కౌన్సిలర్ మహేష్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 26, (జనంసాక్షి):** నారాయణపేట పట్టణంలోని 9వ వార్డులో జెండా ఆవిష్కరించిన కౌన్సిలర్ యు.మహేష్ అనంతరం ఆయన మాట్లాడుతూ కౌన్సిలర్ పదవి కాలం ముగియడంతో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వార్డ్‌లోని అంగన్వాడీ టీచర్లను వార్డు అధికారులను మున్సిపల్ శానిటేషన్ అధికారులను వార్డు స్పెషల్ ఆఫీసర్ కరెంటు లైన్ మెన్ తదితరులను ఘనంగా శాలువా పూలమాల మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి,శశికళ, ఆయాలు రేణుకా, రాధ, స్వప్న ఆశ వర్కర్లు దస్తమ్మ, నర్మదా మున్సిపల్ వాటర్ సిబ్బంది అంజి. వెంకటేష్, అనిల్, పాండుమున్సిపల్ శానిటేషన్ సిబ్బంది అనిత, తిమ్మఎలక్ట్రిషన్ పాషా వార్డ్ స్పెషల్ ఆఫీసర్ భాస్కర్ వార్డ్ ఆర్పీ రాధ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన చైర్మన్ శ్రీధర్ రెడ్డి



**మానవపాడు, జనవరి 26, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలోని.. ఆదివారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని.. డైరెక్టర్‌లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన పిఏసిఎస్ చైర్మన్ జల్లపురం శ్రీధర్ రెడ్డి. ఇన్చార్జి కార్యదర్శి ప్రభాకర్, సంఘ డైరెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్ కుమార్, సిబ్బంది సాయి ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**మిడ్జిల్, జనవరి 26, (జనంసాక్షి):** మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ, గిర్ధవర్ అంబిక, సీనియర్ అసిస్టెంట్ రాఘవేందర్, జూనియర్ అసిస్టెంట్ శ్రావణ్ కుమార్, ఆయా శాఖల ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన 4 పథకాల ప్రారంభ కార్యక్రమం

- హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ దైవ సహాయం



**ఉర్కొండ, జనవరి 26, (జనంసాక్షి):** మండలంలోని నర్సంపల్లి గ్రామంలో ప్రజాపాలన నాలుగు పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ దైవ సహాయం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో నర్సంపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలకు సంబంధించి గ్రామంలోని లబ్ధిదారులకు పత్రాలను అందజేయడం జరిగింది. సందర్భంగా అధికారులు మాట్లాడతూ అర్హులైన ప్రతి పేదవారికి ప్రజాపాలన సంక్షేమ పథకాలు అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ప్రతి గ్రామంలో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి,ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా పగడ్బందీగా అధికారులు లబ్ధిదారుల ఎంపిక జాబితాను తయారు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామకోటి, ఎంపీడీవో కృష్ణయ్య, మండల ప్రత్యేక అధికారి సంతోష్ రావు, ఎంపీ ఓ నరసింహులు, డి టి సీనయ్య, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, మండల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా



**మఖ్తల్, జనవరి 26, (జనంసాక్షి):** భారత 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా మఖ్తల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయా పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలో ప్రభాత్ బేరీలో పాల్గొని ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చోట్ల జరిగిన పథకావిష్కరణ వేడుకల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ 76 గణతంత్ర దేశంలో ఎన్నో సవాలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నామన్నారు ఎందరో అమరుల త్యాగఫలమే సర్వసత్తాక దేశంగా కొనసాగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ దేంగా ప్రభుత్వాలు సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం

- పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి, జనవరి 26, (జనంసాక్షి):** ప్రజలకిచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకేసారి అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను వనపర్తి మండలంలోని అప్పాయపల్లిలో ఆదివారం జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. అనంతరం, గోపాల్పేట మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో కూడా నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జారీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి, గోపాల్పేట తహసిల్దార్ తిలక్ రెడ్డి, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



**మిడ్జిల్, జనవరి 26, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని బాగేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. మొదటిరోజు దోనూరు గ్రామంలో 98 ఇందిరమ్మ ఇండ్లు, 133 రేషన్ కార్డులు, 1000 29 మంది రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 20 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించడం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రారంభం రోజు కాబట్టి ఒకే గ్రామంలో ఇచ్చామని రేపటినుండి నిరంతర ప్రక్రియలో భాగంగా మిగతా గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తామని ప్రజలు ఎవరు అపోహాలకు లోనై అధైర్యపడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ, వివిధ పార్టీల నాయకులు లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు విరమం లేదు

- సాధారణంగా వీడ్కోలు



**పెబ్బేరు, జనవరి 26, (జనంసాక్షి):** ప్రజా సేవలో పరితపించే ప్రజా ప్రతినిధులకు విరమంలేదని మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రెస్వామి అన్నారు. ఆదివారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాజకీయ రంగంలో ప్రవేశించడానికి కారణాలు అందుకు, ఈ స్థాయిలో ఉండటానికి ప్రధాన వ్యక్తులు పెబ్బేరు పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని, తెలిపారు. గడిచిన ఐదేళ్ల అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. వార్డు కౌన్సిలర్ల సహకారం ఉండటం వల్లే ఈ స్థాయికి వచ్చామని, అన్నారు. మున్సిపల్ పాలకవర్గానికి పారిశుద్ధ్య కార్మికులు సన్మానం చేశారు. మెప్మా మహిళా అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో పాలకవర్గానికి పూలమాల శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, గోపి బాబు రామకృష్ణ నాయుడు, ఎల్ల స్వామి, మేకల సుమతి ఎల్లయ, కార్పాకుల సువర్ణ వెంకట రాములు,పార్వతి మహేందర్ గౌడ్, పద్మా వేణు, నాయకులు రాజశేఖర్ బలరాం బాలస్వామి నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ పంపిణీ చేసిన ఇంద్రకంటి వెంకటేష్, ఆర్ మౌలాలి



**వీపనగండ్ల, జనవరి 26, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలకు, విద్యార్థులకు పలు వస్తువులు వితరణగా ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి బాలరాజు వివరాల ప్రకారం ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రగణ మోని భారతి మోహన్ విద్యార్థులకు షూ, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన జయన్న, గోపాల్ పేట్ మండలానికి చెందిన పుట్టపాకుల కృష్ణమ్మ లు సౌండ్ బాక్స్ సిస్టంను, విశ్రాంత ఏఈ పళ్ళ నిర్మల నరసింహారెడ్డి ప్రింటర్, జిరాక్స్ మిషన్‌ను అందజేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు వి స్వామి, పి శ్రీనివాసులు, జి చిన్న రాముడు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం వితరణగ ఇచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పాఠశాల సిబ్బంది శాలువాతో సన్మానించారు.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మక్తల్, జనవరి 26, (జనంసాక్షి):** మక్తల్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నేతాజీ మార్గ్ వాసవి మాత చౌరస్తా నందు 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బజరంగ్ దళ్ పాలమూరు జిల్లా సాప్తహిక్ ప్రముఖ్ పి. భీమేష్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్, పట్టణ ప్రముక్ మూర్తి, సహ ప్రముక్ రామాంజనేయులు, గోరక్ష ప్రముక్ నాగరాజు, వంశీ, అంజి, శివ, ఆనంద్, నవీన్, శ్రీను, సురేష్, వెంకటేష్, రాము, అరవింద్, శ్రీను, మోహన్, బజరంగ్ దళ్ కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా రెపరెపలు



**పెబ్బేరు, జనవరి 26, (జనంసాక్షి):** 76వ జాతీయ గణతంత్ర దినోత్సవం పెబ్బేరు మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెబ్బేర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, వ్యవసాయ అధికారి మున్నా, ఎంపీడీవో రవీందర్, మార్కెట్ యార్డులో ఈవో అనిల్ బాబు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గణేష్ బాబు, మండల పరిధిలో న్యాయ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండా సమర్పించి వందనాన్ని స్వీకరించారు.

## 4వ వార్డుల్లో ఐదు లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ, కల్వర్టు పనులకు శంకుస్థాపన



**మఖ్తల్, జనవరి 26, (జనంసాక్షి):** మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 4వ వార్డులో 5 లక్షలతో నిర్మించనున్న 75 మీటర్ల డ్రైనేజీ, 6 కల్వట్లు నిర్మాణానికి నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో నిర్మించనున్న పనులకు మున్సిపల్ ఛైర్మన్ బల్చేడ్ పావని మల్లి కార్జున్, వైస్ ఛైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవం రోజు ఈ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రసన్న బలరాం రెడ్డి, అర్చన, ఇర్ఫాన సుల్తానా, అన్వర్ హుస్సేన్, ఎరుకలి మొగులప్ప, జగ్గాలి రాములు, గొల్లపల్లి నారాయణ, వార్డు సభ్యులు రామ్ మాధవ్, తిరుపతి వెంకటేష్, డొంగుల బాలరాజు, టీంగిలి నర్సిములు, కాన్దొడ్డి నర్సిములు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**బిజినేపల్లి, జనవరి 26, (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన బత్తిని జంగమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది మృతురాలి కుటుంబాన్ని మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి ఆదివారం నాడు పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఆయన వెంటబాల స్వామి, తెప్ప విష్ణు, దాసరాజు, సాయిబాబు, తదితరులు ఉన్నారు.

## చారకొండ మండలంలో రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా



**చారకొండ, జనవరి 26, (జనంసాక్షి):** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాంగౌడ్, మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్,సింగిల్ విండో డైరక్టర్లు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మండలంలో అర్హులందరికీ పథకాలు అందిస్తాం



**చారకొండ, జనవరి 26, (జనంసాక్షి):** మండలంలో అర్హులందరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందిస్తామని మండల ప్రత్యేక అధికారి రఘునాథ్ రావు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పథకాలు అందింస్తామన్నారు. గోకారంలో ఇందిరమ్మ ఇండ్లు 160, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 30, నూతన రేషన్ కార్డులు 161, రైతు భరోసా 1206 మంది లబ్దిదారులకు అందజేసిన్నట్లు వివరించారు. కార్యక్రమంలో తాసిల్దార్ సునిత, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఏడీఏ కిరణ్, ఏవో తనుజరాజు, ఎంపీవో వెంకటేశ్, డీటీ విద్యాధరిరెడ్డి, ఏపీవో లక్ష్మయ్య, సినియర్అసిస్టెంట్ శ్రీను, ఆర్ఎలు భరత్ రెడ్డి, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు, ఏఈవోలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కమిటీ నూతన భవనం ప్రారంభం



**వీపనగండ్ల, జనవరి 26, (జనంసాక్షి):** వీపనగండ్ల గ్రామీణ ప్రాంతాలలో రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతు కమిటీలు కృషి చేస్తాయని, రైతుల కోసం భవనాన్ని ఏర్పాటు చేసుకొని గణతంత్ర దినోత్సవం రోజు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని వీపనగండ్ల రైతు కమిటీ అధ్యక్షుడు పోతుల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముంత కృష్ణయ్య యాదవ్ అన్నారు. కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య, ముంత మల్లయ్య యాదవ్ యాదవ్, మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్ కోశాధికారి ఆవుల నారాయణ నాయకులు ఎత్తం బాలస్వామి, రవీందర్ రెడ్డి, బసవరాజ్ గౌడ్, వెంకటయ్య, నరేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మానవపాడు, జనవరి 26, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని.. శాఖ గ్రంథాలయం కార్యాలయం దగ్గర 76వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, మహాత్మ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ రెడ్డప్ప, ఏఈలు ప్రశాంత్, భరత్ రెడ్డి, జే టి ఓ ఖలీల్, పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాల లబ్ది చేకూరుస్తాం

◆ మాజీ పిఎసీఎస్ చైర్మన్ వెంకట్ స్వామి



**బిజినేపల్లి, జనవరి 26, (జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుస్తామని మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి అన్నారు. మండలంలోని అల్లీపూర్‌లో ఆదివారం ప్రజా పాలన గ్రామసభను మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించి లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, అత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు. వచ్చిన లబ్దిదారులకు ప్రొసిడింగ్స్ అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీరాములు, ఎంపీడీఓ కతలప్ప, నాయ బ్ తహసీల్దారు రవి కుమార్, ఏవో నీతి రెడ్డి, ఎంపీవో నరసింహులు, ఎంఆర్ఐ బాల్రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, మాజీ సర్పంచులు అవంతి శంకర్, రాంచందర్, తిరుపతయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గద్వాల్ రూరల్, జనవరి 26, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఫరేట్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు గద్వాల జిల్లా కలెక్టర్ ఎస్పీ టి. శ్రీనివాసులు జిల్లా సాయి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడేలా సంక్షేమంలో ప్రభుత్వ ప్రాధాన్యంగా ప్రతి అర్హులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడం యువతకు ఉపాధి ఉద్యోగాల కల్పన నైపుణ్యాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మల్దకల్, జనవరి 26, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఆదివారం మండల పరిషత్,తహసిల్దార్ కార్యాలయలలో 76వ గణతంత్ర దినోత్సవ ఘనంగా జరుపుకున్నారు. తాసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ జుబేర్ మొహిద్దిన్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఝాన్సీ రాణి,ఎంపీఓ రాజశేఖర్,ఆర్ఐ నాగిరెడ్డి,సీనియర్ అసిస్టెంట్ అశోక్,సూర్య ప్రకాశ్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, పెద్దపల్లి సీతారాంరెడ్డి, ఏపీఓ సుజాత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వీపనగండ్ల, జనవరి 26, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వరలక్ష్మి, మండల ప్రజా అభివృద్ధి కార్యాలయంలో శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై కె రాణి, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రమేష్ రెడ్డి, సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రియ, మహిళా సమాఖ్య మండలి భవనంలో ఏపిఎం బుచ్చయ్య, రైతు కమిటీ భవనంలో కృష్ణయ్య, వెంకట్ రెడ్డి, ప్రెస్ క్లబ్ భవనంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ దాస్, వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల భాను ప్రకాష్, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో, వివిధ అంగన్వాడి కేంద్రాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఊరుకొండ, జనవరి 26, (జనంసాక్షి):** మండలంలో 79వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రామకోటి, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణయ్య,, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వీరబాబు, ప్రభుత్వ పాఠశాలలలో, నేతాజీ యువజన సంఘం బిజెపి కార్యాలయం ఆవరణలో రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో ప్రదర్శన చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ కార్యాలయాల సిబ్బంది మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల బాధ్యులు, పాల్గొన్నారు.

## మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు పట్ల హర్షం





**వీపనగండ్ల, జనవరి 26, (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డు మందకృష్ణ మాదిగకు దక్కడం పట్ల జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, ఎం.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి పరుశురాము మాదిగ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా వ్యవహారాల విభాగంలో మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చిందని అన్నారు. ప్రజలను చైతన్య పరచడంలో తెలుగు రాష్ట్రాలలో ఆరోగ్యశ్రీ పథకం సృష్టించి అమలుపరిచేటట్టుగా చేయడానికి కారణం మందకృష్ణ మాదిగ అని గుర్తు చేశారు. వర్గీకరణ కోసం ఉద్యమం ప్రారంభించిన మందకృష్ణ మాదిగ, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని అందరి సమస్య పైన పోరాడిన వ్యక్తి అని అన్నారు. చిన్నపిల్లలకు ఉచితంగా గుండె శస్త్ర చికిత్స కోసం ఉద్యమం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

◆ అచ్చంపేట ఆర్టీవో మాధవి

**అచ్చంపేట, జనవరి 26, (జనంసాక్షి):** మండల పరిధిలోని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట ఆర్డీవో మాధవి ఆన్నారు. ప్రజాపాలన పైలట్ ప్రాజెక్టుగా మండలంలోని అంకిరోనిపల్లి గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆదివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు. రైతు భరోసాలపై ప్రజలకు అవగహాన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మధుసూదన్ గౌడ్, పిఆర్ డీఈఈ చంద్రకళ. గ్రామ ప్రత్యేక అధికారి జెట్టి ఆశోక్ కుమార్.డిటి బలరాం, కృష్ణాజీ, పంచాయతికార్యదర్శులు, ఏఈ వో అంగన్వాడీ టీచర్లు, వివిధ పార్టీల నాయకులు నర్సయ్య, రామనాథం. గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ మహిపాల్ నాయక్‌కు నివాళులు



**చారకొండ, జనవరి 26, (జనంసాక్షి):** మండలంలోని మర్రిపల్లి పంచాయతీలోని బోడబండతండాలో తండాకు చెందిన ఆర్మీ వీరజవాన్ మహిపాల్ నాయక్ విగ్రహానికి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు బాలాజీ సింగ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి లస్కర్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర పర్కింగ్ ప్రసిడెంట్ శంకర్ నాయక్, బంజార జాతీయ కార్యనిర్వహక అధ్యకుడు వెంకట్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ గజ్జె యాదయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, మహిపాల్ నాయక్ కుటుంబ సభ్యులు శ్రీను, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** రాష్ట్రంలోని నిరుపేదల అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 119 నియోజకవర్గాలలో చిట్ట చివరి అర్హుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతామని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీ ల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ పథకాలను తాను ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం (నారాయణపేట జిల్లా) కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో ఆదివారం ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు సీఎం కార్యక్రమాన్ని సీఎస్ శాంతకుమారి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, నారా యణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన నాలుగు కొత్త పథకాల ప్రారంభోత్సవ సభలో సీఎం మాట్లాడుతూ. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 2022 వరకు రాష్ట్రంలో రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా కొడంగల్ నియోజకవర్గానికి జరగాల్సిన న్యాయం జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, రెవెన్యూ కలెక్టర్ బేన్ షాలమ్, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర సివిల్ కాల్ కార్యదర్శి చౌహాన్, అగ్రికల్చర్ ఏడి విజయకుమార్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డిఓ రామచంద్ర, గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ కుమార్, డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కోస్గి మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన పార్టీ కాంగ్రెస్



పట్టణాలను మున్సిపాలిటీలను గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదికాలంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ఆయన దుయ్యబట్టారు. మార్పు అంటే ప్రజలను దోచుకోవడమేనని రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త భాష్యం చెప్పిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు అక్రమంగా ప్రజా సంపాదన దోచుకునేందుకు దుకాణాలను ఓపెన్ చేశారని అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో గత ఐదేళ్లుగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిందని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్, సూర్ లత కాటన్ మిల్లు అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు,మండల వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో గతంలో కంటే బిఆర్ఎస్ పార్టీకి అధిక సీట్లు రావడం ఖాయమని ఆ దిశగా ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మనోహర్ రెడ్డి, బావండ్ల మంజుల మధు, ఖలీల్, నూనె యాదమ్మ శ్రీనివాస్, తయారలి, సౌజన్య, చైతన్య కిషోర్ రెడ్డి, బన్నీ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల వృత్తి పవిత్రమైనది



- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్

**వీపనగండ్ల, జనవరి 26, (జనంసాక్షి):** జర్నలిజం వృత్తి పవిత్రమైనదని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత విలేకరులుగ మనందరిపై ఉందని, యూనియన్‌లో ఉండి జర్నలిజం వృత్తికి చెడ్డ పేరు తీసుకువస్తే అటువంటివారిని ఉపేక్షించేది లేదని టియూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. ఆదివారం వీపనగండ్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన టియుడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమాన్ని యూనియన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జర్నలిస్టుల ప్రతి సమస్యను రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి జర్నలిస్టులకు కావలసిన విద్య, వైద్యం, అక్రిడేషన్ కార్డు, ఇళ్ల స్థలాలపై మొదటి నుంచి కొట్లాడి ఇప్పించిన ఏకైక యూనియన్ ఐజేయు యూనియన్ అని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న రాష్ట్ర నాయకులు అక్రిడేషన్లపై చర్చించి,వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ అక్రిడేషన్ వచ్చేలా చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నామని, అర్హత గల ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ వస్తుందని, వస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మాధవ రావు, మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, వీపనగండ్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణయ్య, వార్త జిల్లా స్టాపర్ విజయ్, సీనియర్ జర్నలిస్టులు బాలస్వామి, నటరాజ్, శివ శంకర్, ప్రెస్ క్లబ్ సభ్యులు డి నాగేష్, వీరబాబు, సత్యనారాయణ, ఉన్నారు.

# దేశభక్తి చాటిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు




**మానవపాడు, జనవరి 26, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం.. ఉండవల్లి మండల పరిధిలోని బొంకూరు గ్రామంలో ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల టీమును ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు డాక్టర్ వల్లి, ఈశ్వరన్న, నబి, మనోజ్, వేణు, భాష, మౌళి, కాల్వ రామకృష్ణ, ఆనంద్, శుభాన్, జెసిబి నాయుడు, హెచ్ రాముడు, హెచ్ నాగశేషులు, మిట్ట మీద మధు, బీచుపల్లి, ఆటో ఉషన్, చిన్న, రాఘవేంద్ర, పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



**శ్రీరంగాపూర్, జనవరి 26, (జనంసాక్షి):** ఆదివారం శ్రీరంగాపురం మండల పరిధిలోని శేరిపల్లి గ్రామపాఠశాలలో విద్యార్థులకు 26 జనవరి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ వేడుకలలో భాగంగా విద్యార్ధులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలకు బహుమతులు మాజీ సర్పంచ్ మేకల వెంకటయ్య తన సొంత ఖర్చుల తో అంద జేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి పాల్గొని అందరికీ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపి, విజేతలకు బహుమతులు అందజేసిన కార్యక్రమంను ఉద్దేశించిమాట్లాడం జరిగింది. ఈకార్యక్రమంలో సింగల్విండో మాజీ డైరెక్టర్ రాములు, యువజన నాయకులు బంగారు పెంటయ్య 108 కురుమూర్తి ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, అందరూ పాల్గొనడం జరిగింది.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి



**వనపర్తి, జనవరి 26, (జనంసాక్షి):** జిల్లాలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. పారదర్శకమైన ప్రజాపాలనను అందించి, వారి ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాలాపన చేశారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై ఉపన్యసించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధురాలు సీతమ్మను శాలువాతో సత్కరించారు. వేదికపై జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, స్థానిక శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**చారకొండ, జనవరి 26, (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో 76వ ఘన తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అంకిళ్ల ప్రశాంత్, కుమార్ కార్యదర్శి కుందేటి పరశురాములు, కోశాధికారి జంతుక ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పంపిణీ



**చారకొండ, జనవరి 26, (జనంసాక్షి):** చారకొండ మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో 76వ ఘన తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎన్నో సంవత్సరాలుగా చంద్రాయన్ పల్లి గ్రామంలో సేవలందిస్తున్నటువంటి ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ గారికి, అంగన్వాడి టీచర్ భాగ్యమ్మ గారిని చాలువతో సన్మానం చేయడం జరిగింది బిజెపి మండల అధ్యక్షులు గజ్జ వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకొని శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు,నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఇమాంపూర్ గ్రామాన్ని దత్తత తీసుకుంటా

◆ మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు



**తూప్రాన్, జనవరి 26, (జనంసాక్షి):** ఇమాంపూర్ గ్రామానికి వ్యవసాయ ఆధునిక పద్ధతులు కూరగాయల పంటలు ఇతర పంటలకు సంబంధించిన ఆధునిక పరిజ్ఞానం మీ గ్రామ రైతులకు అందించి అభివృద్ధి బాటలో తీసుకెళ్లడానికి తాను గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు తెలిపారు ఇమాంపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తాను 1995 ఒక ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్న సమయంలో ఈ గ్రామస్తులతో అవినాభావ సంబంధాలు ఉన్నాయని గ్రామాన్ని మరింత అభివృద్ధి దశలో తీసుకువెళ్లడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అభివృద్ధి సాధించడానికి తాను దత్తత తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య ఎంపీడీవో శేషాద్రి తాసిల్దార్ విజయలక్ష్మి గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ ఎంపీ ఓ సతీష్ గ్రామ సెక్రెటరీ కల్పన గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు. వేసే అధికారికి సంఘములు దత్తత తీసుకుంటానని ఉంటానని ప్రకటించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగుమల్లును సీఈఓ సన్మానించారు.

## సంక్షేమ పథకాల అమలు పత్రాలను అందిస్తున్న జైయింట్ కలెక్టర్ నాగేష్



**చిన్నశంకరంపేట, జనవరి 26, (జనంసాక్షి):** ఆదివారం చిన్నశంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామపంచాయతీ తండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను లాంఛనంగా జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ బుచ్చమ్మ రాముల నాయక్, తాసిల్దార్ అబ్దుల్ మనన్, ఎంపీడీవో దామోదర్, ఏపీవో రాజ్ కుమార్, ఏపిఎం లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, ఆవుల గోపాల్ రెడ్డి, పోతురాజు మనోజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తోపాతూ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన కరుణాకర్ రెడ్డి



**శివ్వంపేట, జనవరి 26, (జనంసాక్షి):** క్రీడల ద్వారా విద్యార్థులలో మనో ధైర్యం పెంపొందుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ విద్యార్థులు ఊరికేనే చదవకుండా ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని, ప్రణాళిక బద్ధంగా చదివి వారు ఎంచుకున్న గమ్యానికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గైనిభైటీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**సంగారెడ్డి జిల్లా విలేకరుల యంత్రాంగం, (జనంసాక్షి):** స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ మహేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమిషనర్ ఉమా, తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ సంస్వతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జహీరాబాద్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయ ఆవరణలో, నాగలిగిద్ద మండలం ముక్తాపూర్ గ్రామంలో, రాయికొడ్ తో పాటు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కంగ్టి తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ అబ్దుల్ నజీమ్ ఖాన్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. పటాన్ చెరువు పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో పిఎసిఎస్ డైరెక్టర్ రాఘవేంద్ర రెడ్డి జెండా ఆవిష్కరించి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలోని శాంతిని కేతన్ విద్యాలయంలో 76వ గణతంత్ర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సదాశివపేట పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారాయణఖేడ్ వేడుకల్లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.































## ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు ప్రారంభం



**తూప్రాన్, జనవరి 26, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలనలో భాగంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల కాజా మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారులు మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో ప్రారంభించారు.ప్రత్యేక అధికారి ఈఈ నర్సింలు ఎమ్మార్వో చంద్ర శేఖర్ రెడ్డి,ఎంపీడీఓ వేంకటేశ్వర్ రెడ్డి, ఎంపీఓ లక్ష్మి నర్సింలు పాల్గొని గ్రామ తాజా మాజీ సర్పంచి ప్రభావతి పెంటయ్య ఈఓ స్వామీతో కలిసి పథకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 26, (జనంసాక్షి):** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేషన్ అధికారి యునస్, వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చిలప్ చేడ్, జనవరి 26, (జనంసాక్షి):** మండల కేంద్ర మైనటువంటి చిలప్ చేడ్ తాసిల్దార్ కార్యాలయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం స్థానిక ఠాణలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఆయా కార్యాలయ అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ వేడుకల్లో తాసిల్దార్ ముసాదిక్, ఎంపీడీవో ఆనంద్, ఎస్సై నర్సింలు, ఆయా శాఖలకు సంబంధించిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన గణతంత్ర వేడుకలు



**సిద్దిపేట టౌన్, జనవరి 26, (జనంసాక్షి):** గంతంత్ర దినోత్సవంలో భాగంగా సిద్దిపేట మండలం తడ్కపల్లిలో గల శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం పాఠశాలలో విద్యార్థుల నృత్యాల ప్రదర్శనలతో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు కొమురవెల్లి శేఖరం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడి భవిష్యత్తులో పాఠశాలకు, తల్లిదండ్రుల కు రుణపడి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు శ్రీ కొమురవెల్లి శేఖరం, శ్రీ సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి సాంబశివరావు, జిల్లా సహకార దర్శి వీరారెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల నారాయణ, పాఠశాల కార్యదర్శి శ్రీ మంతుపురి నారాయణ, అకాడమిక్ ఇంచార్జ్ మడుపు విజయలక్ష్మి, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 26, (జనంసాక్షి):** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 26, (జనంసాక్షి):** మెదక్ జిల్లాలోని కొల్చారం మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రమైన కొల్చారంతో పాటు పలు గ్రామాల్లో అధికారులు, అనధికారులు, రాజకీయ నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హుస్నాబాద్, జనవరి 26, (జనంసాక్షి):** హుస్నాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

# క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి



**ఝరాసంగం, జనవరి 26, (జనంసాక్షి):** క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు (మాజీ ఎంపీటీసీ) ఎస్.కె హఫీజ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సిద్దపూర్ గ్రామంలో హఫీజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్స్ 11 క్రికెట్ టోర్నమెంట్.ఫైనల్ పోటీలో గుర్రం గట్టు తాండ టీమ్ పై సిద్దాపూర్ ఫ్రెండ్స్ సిసి టీమ్ ల మధ్య పోటీ హెూరా హెూరాగా సాగింది. ఫైనల్ గా సిద్దాపూర్ ఫ్రెండ్స్ సిసి విజయం సాధించింది. విజేతగా నిలిచిన టీంను 50 వేల నగదుతో పాటు కప్పును అందించారు. ద్వితీయ బహుమతిగా గుర్రం కొట్ట తండా ను 25 వేల నగదుతో పాటు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ విరమని సంగారెడ్డి, నాయకులు భద్రారెడ్డి, రామ్ రెడ్డి, యువ నాయకులు, ఆర్గనైజర్ దత్తారెడ్డి, మొహిజ్, శ్రీకాంత్, దినాకర్, సద్దాం, శ్రీను, క్రికెట్ అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 26, (జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.

# తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్సీ మృతి బాధాకరం



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 26, (జనంసాక్షి):** మాజీ ఎమ్మెల్సీ సత్యనా రాయణ మృతి బాధాకరమని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సంగారెడ్డికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యానిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు.వీరి వెంట తాజా మాజీ జెడ్పి ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్య రెడ్డి, శంకరంపేట ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# టాపర్‌కు నగదు బహుమతి



**రాయికోడ్, జనవరి 26, (జనంసాక్షి):** మండల కేంద్రమైన రాయికోడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023,24 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నగదు బహుమతినీ అందజేశారు. శంషొద్దీన్ పూర్ గ్రామానికి చెందిన టాపర్ మధుకర్‌ను పాఠశాల పూర్వ విద్యార్థులు 2001, 2002 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఎంఈఓ అంజయ్యతో కలిసి మధుకర్ ను శాలువా పూల మాలలతో సన్మానించిన రూ 10 వేల నగదు బహుమతిని అందజేశారు. అనంతరం విద్యార్థి కి అభినందించారు. ఈ ఏడాది టాపర్ గా నిలిచినా ఇద్దరికీ కూడా నగదు బహుమతి అందజేస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో మొగులప్ప, సాయిరాం శెట్కార్, హన్మంత్రావు, గోపాల్, అంజన్న, జనార్దన్, శివ ప్రసాద్, హన్మాగౌడ్,ఎంఈఓ అంజయ్య,ఉపాధ్యాయులు వినోద పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కౌడిపల్లి, జనవరి 26, (జనంసాక్షి):** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం రోజు త్రివర్ణ పతాకాన్ని మొదటగా గ్రామపంచాయతీ వద్ద, ఎంపీడీవో శ్రీనివాస్,పంచాయతి సెక్రటరీ వెంకటేశం, ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో స్వాతంత్ర సమరయోధులను స్మరిస్తూ భరతమాత నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో, ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం వ్యవసాయ, మహిళా సమాఖ్య శ్రీ శక్తి కార్యాలయం, పశువుల దావఖాన, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# పైలట్ ప్రాజెక్టుగా చిలప్ చెడ్



**చిలప్ చేడ్, జనవరి 26, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలను 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా మండల కేంద్రమైన చిలప్ చేడ్ గ్రామాన్ని తీసుకొని మండలంలోని శిలాంపల్లి రైతు వేదికలో ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులకు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముసాదిక్ ఎంపీడీవో ఆనంద్ ఈవో రాజశేఖర్ గౌడ్ ఎస్ఐ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు

- మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్



**నర్సాపూర్, జనవరి 26, (జనంసాక్షి):** నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు అభివృద్ధికి సహకరించిన వారందరికీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి నహీముద్దీన్ ధన్యవాదాలు తెలిపారు,ఆదివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పట్టణ ప్రగతిలో భాగంగా ఆరో వార్డులో సుమారు రెండు కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజ్, కాలువతో పాటు బోర్లు వేయించడం జరిగిందన్నారు. వార్డును అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు కృషి చేశానని కొన్ని పనులు మాత్రమే మిగిలిపోయాయి అన్నారు. వార్డు అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, అధికారులకు, వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల్లో ఆదరణ పొందుతున్న పత్రిక జనంసాక్షి

- పత్రికా క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రోహిత్



**చిన్నశంకరంపేట్, జనవరి 26, (జనంసాక్షి):** ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తలు అందించడంలో జనం సాక్షి పత్రిక వారధిగా పని చేస్తూ ప్రత్యేకతను సంతరించుకుంటుందని నిజాలను నిర్భయంగా రాయడంలో తనదైన శక్తిని ప్రదర్శిస్తూ ప్రతిరోజు వచ్చే ఎడిషన్ కొత్త కోణాన్ని అందిస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు ఆదివారం చిన్న శంకరం పేట జనంసాక్షి విలేఖరి తన పత్రిక క్యాలెండరు మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌కు ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పత్రిక రంగంలో నూతన ఉరవడిని సృష్టిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకోవడం ముదావహం అన్నారు నిత్యం నూతనంగా వెలుగోడుతూ సృజనాత్మకతకు కలిగి ఉన్న పత్రిక జనం సాక్షి అని అన్నారు అయితే ప్రజల సమస్యలపై గాని నిజాలను వెలికితీయడంలో గాని ముందు ఉంటూ అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొంది ఇతర పత్రికలతో పోటీపడుతున్న పత్రిక జనంసాక్షి అని అన్నారు ఈ కార్యక్రమంలో జనం సాక్షి శంకరంపేట విలేఖరి గిరుకల యాదగిరి నాయకులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, జనవరి 26, (జనంసాక్షి):** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ. నారాయణ తెలిపారు. ఎస్ఐ వివరాలు... చిన్న శంకరంపేటుచేగుంట రోడ్‌లో రాధా స్టీల్ ఫ్యాక్టరీ పార్కింగ్ దగ్గర నడుచుకుంటూ వెళుతున్న సంచార్ షా (35) బిఆర్ రెస్టారెంట్ కి చెందిన వ్యక్తి ని గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయాలు కాగా గాంధీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం ఈనెల 21న పంపగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై నారాయణ తెలిపారు. మృతున్ని చిన్న తమ్ముడు గుళిత్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ తెలిపారు.